పుష్పవిలాపం : జంధ్యాల పాపయ్య శాస్త్రి

నేనొక పూల మొక్కకడ నిల్చి, చివాలున కొమ్మ వంచి గో
రానెడు నంతలోన విరులన్నియు జాలిగ నోళ్ళు విప్పి "మా
ప్రాణము తీతువా" యనుచు బావురుమన్నవి కృంగిపోతి నా
మానస మందెదో తళుకుమన్నది పుష్పవిలాప కావ్యమై

ఆయువుగల్గు నాల్గు గడియల్ కనిపెంచిన తీవతల్లి జా
తీమత దిద్ది తీర్తుము తదీయ కరమ్ములలోన స్వేచ్ఛమై
నూయల లూగుచున్ మురియు చుందుము ఆయువు దీరినంతనే
హాయిగ కన్ను మూసెదము ఆయమ చల్లని కాలి వ్రేళ్ళపై.

గాలిని గౌరవింతము సుగంధము పూసి, సమాశ్రయించు భృన్
గాలకు విందు సేసెదము కమ్మని తేనెలు, మిమ్ము బోంట్ల నే
త్రాలకు హాయి గూర్తుము, స్వతంత్రుల మమ్ముల స్వార్తబుద్ధితో
తాళుము త్రుంప బోకుము! తల్లికి బిడ్డకు వేరు సేతువే!

ఊలు దారాలతో గొంతు కురి బిగించి
గుండెలోనుండి సూదులు గ్రుచ్చి కూర్చి
ముడుచు కొందరు ముచ్చట ముడుల మమ్ము
అకట! దయలేని వారు మీ యాడువారు.

మా వెలలేని ముగ్ధ సుకుమార సుగంధ మరంద మాధురీ
జీవితమెల్ల మీ కయి త్యజించి కృశించి నశించిపోమె మా
యౌవన మెల్ల కొల్లగొని ఆపయి చీపురి తోడ చిమ్మి మ
మ్మావల పారపోతురు గదా! నర జాతికి నీతి యున్నదా!

బుద్ధదేవుని భూమిలో పుట్టినావు
సహజమగు ప్రేమ నీలోన చచ్చెనేమి?
అందమును హత్య చేసిడి హంతకుండ!
మైల పడిపోయెనోయి! నీ మనుజ జన్మ

Acknowledgements to Sreenivas Paruchuri
